క్లుప్తంగా

హోంగార్డు కుమార్తెకు సీపీ అభినందన



వరంగల్ క్రైం: వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లోని ఎంటీ విభాగంలో డ్రైవర్‌గా పనిచేస్తున్న హోంగార్డు గుంటికంటి కుమారస్వామి కుమార్తె ఇటీవల జరిగిన మెడికల్ కౌన్సెలింగ్‌లో హంటర్‌రోడ్డులోని కొలంబో మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈమేరకు వర్షితను సీపీ అభినందించారు.

నిత్యావసర సరుకుల అందజేత



మడికొండ: మడికొండ గ్రామానికి చెందిన గుడికందుల మానస్విత కాలు రోడ్డు ప్రమాదంలో విరిగింది. బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ఆ కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులను మడికొండ పోలీసుస్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న జయరాజ్ అందజేశారు.

నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం



విద్యారణ్యపురి: సంగెం మండలానికి చెందిన నిరుపేద విద్యార్థి బొమ్మగాని నాగరుత్విక్ గౌడ్‌కు స్టడీ మెటీరియల్ నిమిత్తం హనుమకొండలోని విద్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్ల మహేందర్, సలహాదారుడు గురిజాల తిరుపతిరెడ్డి రూ.10 వేలు అందజేశారు. వడ్డేపెల్లిలోని ఒయాసిస్ అనాథాశ్రమంలో జరిగిన కార్యక్రమంలో ఫౌండేషన్ బాధ్యులు కలకోట్ల నరేందర్, సభ్యులు ఉదయశ్రీ ప్రభాకర్, కూరపాటి రమేష్, ప్రభాకర్, స్వరూప, బుచ్చయ్య, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరాం వర్ధంతి



కేయూ క్యాంపస్: కాన్షీరాం వర్ధంతిని బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ (బీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ ప్రధాన గ్రంథాలయం ఎదుట బీఎస్ఎఫ్ కేయూ కార్యదర్శి మొకినపెల్లి మహేందర్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ యూనివర్సిటీ ఇన్‌చార్జ్ బొట్ల మనోహర్, నాయకులు భరత్, సందీప్, వినోద్, నాగరాణి, సోనియా, ప్రదీప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చేగువేరాకు ఘన నివాళి




ఖిలా వరంగల్: వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదళ్ల శరత్ ఆధ్వర్యంలో చేగువేరా 57వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేగువేరా చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎస్‌ఏ స్టాలిన్, జిల్లా కమిటీ ప్రతినిధులు సాగర్, అభిరామ్, రాకేష్, శివ, యాకూబ్, వెంకట్రాది పాల్గొన్నారు.

నరకాసుర వధకు ఏర్పాట్లు చేయాలని వినతి



వరంగల్ అర్బన్: ఈనెల 30న వరంగల్ ఉర్సు గుట్ట ప్రాంగణంలో జరగనున్న నరకాసుర వధ ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని కార్పొరేటర్ మరుపల్లి రవి, నరకసుర వధ ఉత్స కమిటీ ప్రతినిధులు కోరారు. ఈమేరకు బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఉత్సవ సమితి ప్రతినిధులు ఆవునూరి రామ్మూర్తి, వనం కుమారస్వామి, మరుపల్ల గౌతమ్, దూడ కొమురెల్లి, కుమారస్వామి పాల్గొన్నారు.

వడ్డెర సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడిగా సాయికుమార్



హసన్‌పర్తి: తెలంగాణ వడ్డెర సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడిగా భీమారానికి చెందిన గుంజె సాయికుమార్ నియమితులయ్యారు. ఈమేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు ప్రకటించారు.

చెరువులో కంచె

- బతుకమ్మ స్థలం ఆక్రమణ
- రూ.2కోట్ల విలువైన భూమికి ఎసరు



కబ్జాకు గురైన బతుకమ్మ స్థలం

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ స్థలాల కబ్జాల పరంపర కొనసాగుతోంది. తాజాగా మండలంలోని వంగపహాడ్ చెరువులో ఓ రియల్టర్ కంచె ఏర్పాటు చేశారు. ఆరెపల్లి - యాదాద్రి జాతీయ రహదారిలోని వంగపహాడ్ చింతల చెరువులో 20 గుంటల భూమి కబ్జాకు గురైంది.

హసన్‌పర్తి మండలంలోని చింతల చెరువు సుమారు 65 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉంది. 60 ఏళ్ల నుంచి ఈ చెరువులో బతుకమ్మ ఉత్సవాలను గ్రామస్తులు నిర్వహిస్తున్నారు. ఎనిమిదేళ్ల క్రితం ఈ స్థలంలో బతుకమ్మ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారు.

రియల్టర్ కన్ను

ఈ స్థలం జాతీయ రహదారికి ఆనుకుని ఉండడంతో ఈ భూమిపై ఓ రియల్టర్ కన్ను పడింది. దాంతో సుమారు 20 గుంటల భూమిని కబ్జా చేశాడు. అంతటితో ఆగకుండా కబ్జా చేసిన స్థలం చుట్టు కంచె ఏర్పాటు చేశాడు. ప్రస్తుతం భూమి కబ్జాకు గురికావడంతో బతుకమ్మ ఉత్సవాలకు ఇబ్బంది అయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ భూమి విలువ ఎకరానికి సుమారు రూ.4కోట్లు పలుకుతోందని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయమై నీటి పారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా వారు స్పందించడం లేదని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం..

చింతల చెరువు కబ్జాపై ఇప్పటికే ఫిర్యాదులు అందాయి. ఆక్రమణకు గురైన భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంటాం. కంచె ఏర్పాటు చేసినా, నిర్మాణాలు చేపట్టినా కూల్చివేస్తాం. కబ్జాదారులపై చర్యలు తీసుకుంటాం.

\- రాజు, డీఈఈ, నీటి పారుదల శాఖ

ఎన్‌సీసీ కేడెట్లకు అభినందనలు



సర్టిఫికెట్లు పొందిన ఎన్‌సీసీ కేడెట్లు

రామన్నపేట: గతనెల 30 నుంచి అక్టోబర్ 9వ తేదీ వరకు ఎనిమిదో కంబైండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంపులో భాగంగా కేయూ పరిధిలోని ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల స్థాయి క్యాంపుల్లో పాల్గొన్న ఎల్‌బీ కళాశాల ఆర్మీ పదవ బెటాలియన్ ఎన్‌సీసీ కేడెట్లను ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డీహెచ్‌రావు అభినందించారు. క్యాంపుల్లో ఎన్‌సీసీ బి.రాము, బి.మోహన్, జె.యశ్వంత్ ఉత్తమ ప్రతిభ కనబర్చి ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్ హైదరాబాద్ క్యాంపునకు ఎంపికైనట్లు తెలిపారు. అలాగే, ఈనెల 16 నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జరగనున్న సికింద్రాబాద్ క్యాంపులో ఈ ముగ్గురు కేడెట్లు పాల్గొంటారని వివరించారు. కార్యక్రమంలో కెప్టెన్ డా.ఎం.సదానందం, శృతి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలి



ర్యాలీలో పాల్గొన్న సంఘాల నాయకులు

హన్మకొండ అర్బన్: డీఎస్సీ ఉద్యోగ నియామకాల్లో భాగంగా తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎంఎస్పీ జాతీయ నేత మందకుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి డిమాండ్ చేశారు. ఈమేరకు మాదిగలకు ఇచ్చిన మాటను సీఎం రేవంత్‌రెడ్డి తప్పినందుకు నిరసనగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బండారు సురేందర్ మాదిగ ఆధ్వర్యంలో అంబేడ్కర్ సెంటర్ నుంచి అమరవీరుల స్తూపం మీదుగా కలెక్టరేట్ వరకు నల్లజెండాలతో బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జాతీయ నేత వేల్పుల సూరన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేష్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు పుట్ట రవి, మంద రాజు, ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శులు బొక్కల నారాయణ, గంగారపు శ్రీనివాస్, ఎంఈఎఫ్ జాతీయ నాయకుడు కుమ్మరి రాజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతిసాగర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

కాళోజీ సెంటర్: ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పునకు వ్యతిరేకంగా సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు ప్రణయ్‌దీప్, నాయకులు మహేందర్, విజయ్, గోపాల్, సుధాకర్, పూర్ణయ్య, రాజు పాల్గొన్నారు.

సంప్రదాయాలను పరిరక్షించుకోవాలి



బహుమతులు ప్రదానం చేస్తున్న రావు పద్మ

హన్మకొండ చౌరస్తా: సంస్కృతీ సంప్రదాయాలను పండుగలకే పరిమితం చేయకుండా పరిరక్షించుకోవాలని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ సూచించారు. హనుమకొండ కాపువాడలోని హనుమాన్ సహిత వేంకటేశ్వరస్వామి ఆలయంలో తెలంగాణ బతుకమ్మ భక్తి జానపద గేయ పోటీలను బుధవారం నిర్వహించారు. శ్రీభారతి సాహితి సంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు చొల్లేటి కృష్ణమాచార్యులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావు పద్మ హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎడెల్లి ఎల్లారెడ్డి, స్థానికులు నాసం కరుణ, మందాటి మనోజ్‌కుమార్, రావుల్‌కార్ శైలజ, పులి పుష్ప, పులి జ్యోతి, కుడికాల సరోజన, సార్గు సుజాత, తదితరులు పాల్గొన్నారు.

పీటీసీలో సరస్వతి విగ్రహం ఆవిష్కరణ



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ పూజ

మామునూరు: ఖిలా వరంగల్ మండలం మామునూరు పోలీస్ శిక్షణ కళాశాలలో ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా పీటీసీ ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ (ఎస్పీ) హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. అలాగే, నూతనంగా ఏర్పాటు చేసిన రిసెప్షన్ కౌంటర్‌ను ప్రారంభించారు. డీఎస్పీలు రమేష్, వెంకటేశ్వర్‌రావు, రవీందర్, భిక్షపతి, పాండునాయక్, చంద్రశేఖర్, నవీన్, విజయ్, కాశిరాం, రమేష్, సత్యనారాయణ, వడ్డె నరేష్‌కుమార్, సుధాకర్, ఏఓ కల్పనరెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్, దశరథం, సుధాకర్, యుగేందర్ పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కుమారస్వామి



హసన్‌పర్తి: చీరలు పంపిణీ చేస్తున్న వెంకటేశ్వర్ రెడ్డి



చీరలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నరేంద్రకుమార్

రామన్నపేట: దసరా పండుగ సందర్భంగా శ్రీమాత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని 22వ డివిజన్‌లోని పారిశుద్ధ్య కార్మికులకు స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి చేతుల మీదుగా బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 23వ డివిజన్ కార్పొరేటర్ చిప్ప వెంకటేశ్వర్లు, శ్రీమాత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ముద్దసాని మల్లిక, ప్రధాన కార్యదర్శి సంజీవరావు, కోశాధికారి కొత్తగట్టు కళ, సభ్యులు శారద, రమాదేవి, మల్లయ్య పాల్గొన్నారు.

ముచ్చర్లలో..

హసన్‌పర్తి: బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పారిశుద్ధ్య కార్మికులు చీరల పంపిణీ చేశారు. ముచ్చర్ల గ్రామానికి చెందిన సీహెచ్.వెంకటేశ్వర్‌రెడ్డి తన తల్లి పూలమ్మ జ్ఞాపకార్థం చీరలు అందజేశారు. కార్యక్రమంలో స్థానికులు శ్రీధర్, చిర్ర రాజేష్, ఆసిష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి మంది పేదలకు..

వరంగల్ చౌరస్తా: దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడో రోజు బుధవారం వరంగల్ గిర్మాజీపేట 26వ డివిజన్‌లోని ఎల్లమ్మ గుడి వద్ద మిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెయ్యి మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మాజీ కార్పొరేటర్ తత్తరి లక్ష్మణ్ నేతృత్వంలో 27 ఏళ్ల నుంచి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నరేంద్ర కుమార్, కాంగ్రెస్ నేత స్వర్ణ, మాజీ కార్పొరేటర్లు రమాబాబురావు, దండు దయాసాగర్, నాయకులు గోరంటల రాజు, ఈగ శంకర్, నెల్లూరు నాగరాజు, గణేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన విద్యుత్ ఉద్యోగులకు సన్మానం



హన్మకొండ: టీజీ ఎన్పీడీసీఎల్‌లో జూనియర్ లైన్‌మెన్ నుంచి అసిస్టెంట్ లైన్‌మెన్‌గా పదోన్నతి పొందిన ఉద్యోగులను ఇన్‌స్పైర్ ఇండియా అకాడమీ సభ్యులు సన్మానించారు. ఇన్‌స్పైర్ ఇండియా అకాడమీ స్థాపించి 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అకాడమీలో శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించిన 30 మంది ఉద్యోగులను హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో సంస్థ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ అభినందించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ అభ్యర్థులకు విషయపరమైన శిక్షణతో పాటు మానసికంగా సిద్ధం చేయడం ద్వారా సులభంగా ఉద్యోగాలు సాధించారని వివరించారు.

కలెక్టర్‌ను కలిసిన ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు



హన్మకొండ: హనుమకొండ కలెక్టర్ పి.ప్రావీణ్యను పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా నూతన కమిటీ సభ్యులు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించారు. అంతకుముందు జెడ్పీ సీఈఓ ఎం.విద్యలతను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో అసోసియేషన్ కె.రవిప్రకాశ్, అసోసియేట్ అధ్యక్షుడు కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చాట్ల రవికుమార్, కోశాధికారి ఎండీ.కాజల్ ఇక్బాల్ అహ్మద్ పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం



ఆహార ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న దాతలు

కాజీపేట రూరల్: జీసస్ ప్రేయర్ హౌజ్ ఆధ్వర్యంలో కాజీపేట జంక్షన్ పరిధిలో నిరుపేదలకు బుధవారం రాత్రి అన్నదానం చేశారు. కాజీపేట చౌరస్తా నుంచి రైల్వే ప్రాంగణం వరకు రోడ్లపై బతుకీస్తున్న అభాగ్యులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్, నాయకులు మేకల ఉపేందర్, సుభాషిని, పాలిమేర గోపి, పాలిశెట్టి జార్జీ, కోద్ర తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి మండపాల్లో అన్నదానాలు

దేవీ నవరాత్రోత్సవాలను నగరవ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమివ్వగా, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదానాలు నిర్వహించారు.

\- సాక్షి నెట్‌వర్క్



కాశిబుగ్గ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో పిల్లలకు పుస్తకాలు అందజేస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా



కడిపికొండలో కాళీమాతకు పూజలు నిర్వహిస్తున్న గాంధీనగర్‌వాసులు



ఖిలా వరంగల్: సామూహికంగా సరస్వతి పూజ చేస్తున్న భక్తులు



కాజీపేట శాంతినగర్‌లో నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న స్థానికులు



వరంగల్ పిన్నావారి వీధిలో అన్నదానం చేస్తున్న బీజేపీ నాయకుడు గందె నవీన్ కుమార్



మడికొండలో అన్నదానం చేస్తున్న ఇన్‌స్పెక్టర్ కిషన్, తదితరులు



దయానందకాలనీలోని కనకదుర్గ దేవాలయంలో అన్నప్రసాద వితరణ చేస్తున్న నిర్వాహకులు



కాజీపేట శ్వేతార్క ఆలయంలో మూల నక్షత్ర పూజలు చేస్తున్న భక్తులు



ఎన్జీఓస్ కాలనీ వడ్డేపల్లిలో అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ మానస - రాంప్రసాద్ దంపతులు

చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంగణం వద్ద ఏర్పాట్లు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

కాశిబుగ్గ: కాశిబుగ్గ చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంగణంలో సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. ఈమేరకు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దూపం సంపత్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించే చెరువు ప్రాంగణాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ చెరువు ప్రాంగణంలో చెత్తాచెదారాన్ని తొలగించి చదును చేసి లైటింగ్, సౌండ్ సిస్టంను ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్లపెల్లి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, గోరంటల మనోహర్, ఓం ప్రకాష్ కోలారియా, తదితరులు పాల్గొన్నారు.

దసరా, రావణ వధ ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

హన్మకొండ అర్బన్ / హన్మకొండ చౌరస్తా: నగరంలోని సిద్ధేశ్వర పద్మాక్షి దేవాలయ ప్రాంగణంలో ఈనెల 12న నిర్వహించనున్న దసరా, రావణ వధ ఏర్పాట్లను దసరా ఉత్సవ సమితి కమిటీ అధ్యక్షులు రావుల సుదర్శన్ ఆధ్వర్యంలో సభ్యులు బుధవారం పరిశీలించారు. ఈసారి 45 ఫీట్ల రావణ విగ్రహాన్ని ఏర్పాటు చేసి వివిధ రకాల బాణసంచాతో రావణ వధ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు వివరించారు. రావణ వధ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వినయ్‌భాస్కర్, ధర్మారావు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, రాజకీయ పార్టీల నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, ఉపాధ్యక్షులు చీకటి ప్రకాష్, సాంబరాజు, రాజ్‌కుమార్, పులి రజనీకాంత్, కనుకుంట్ల రవికుమార్, ప్రధాన కార్యదర్శి పూలదండం రాజారాం, పారుపల్లి రవికుమార్, చేతి రాము, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

మాజీ ఎమ్మెల్సీకి ఆహ్వానం

ఖిలా వరంగల్: ఎమ్మెల్సీ మురళీధర్‌రావుకు దసరా ఆహ్వాన పత్రికను తూర్పు కోట దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బోగి సురేష్, సభ్యులు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు దూడయ్య, వీరన్న, కందిమల్ల మహేష్, నాంద్రే అమర్‌నాథ్, ధర్మరాజు, శ్రీధర్‌రెడ్డి, రమేష్, శ్రీనివాస్, నవీన్, జగదీష్, ఉమేష్, కిరణ్, కర్ణాకర్, ఐలయ్య, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలు బీజేపీ కుటుంబంలో భాగం

ఖిలా వరంగల్: అన్ని వర్గాల వారిని బీజేపీ కుటుంబంలో భాగం చేసేందుకే ఆన్‌లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపటినట్లు బీజేపీ నేతలు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, డాక్టర్ వెంకటరమణ పేర్కొన్నారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేష్ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ తూర్పుకోటలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి, బైరి మురళీకృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మామునూరు ఇన్‌స్పెక్టర్‌గా రమేష్ బాధ్యతల స్వీకరణ



మామునూరు: మామునూరు పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా ఓ.రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం ఇక్కడ పనిచేసిన ఇన్‌స్పెక్టర్ రవికుమార్ బదిలీ అయ్యారు. ఈమేరకు బాధ్యతలు చేపట్టిన ఇన్‌స్పెక్టర్ రమేష్‌ను ఎస్సైలు కృష్ణవేణి, శ్రీకాంత్, సిబ్బంది బుధవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే నరేందర్‌కు పరామర్శ

ఖిలా వరంగల్: వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సోదరుడు రవీందర్ ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. ఈమేరకు నరేందర్‌ను తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ బుధవారం పరామర్శించారు. రవీందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

బొంతు రామ్మోహన్‌కు పరామర్శ

హన్మకొండ: హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌ను తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్, వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు బుధవారం పరామర్శించారు. బొంతు రామ్మోహన్ తల్లి కమలమ్మ ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. హైదరాబాద్‌లో కమలమ్మ చిత్రపటం వద్ద పూలుఉంచి రవీందర్‌రావు నివాళి అర్పించారు.

నాణ్యమైన మందులు విక్రయించాలి

హన్మకొండ చౌరస్తా: ప్రజలకు నాణ్యమైన మందులను అందించినప్పుడే వారి నమ్మకాన్ని చూరగొంటారని ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ అన్నారు. హనుమకొండ చౌరస్తాలో పోలీస్ స్టేషన్‌కు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన కీర్తి మెడికల్స్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కీర్తి మెడికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ తిరుపతిరెడ్డి, డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటివరకు 24వ శాఖను ప్రారంభించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు



ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో బతుకమ్మ ఆడుతున్న ఉద్యోగులు



హనుమకొండలో లార్డు వృద్ధాశ్రమంలో..



కర్ణాటకలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఉపాధ్యాయ కుటుంబాలు